మరోసారి ఆశీర్వదిస్తే కార్యకర్తలా సేవ చేస్తా

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- నడిగూడెం, మోతె మండలాల్లో విస్తృత ప్రచారం

నడిగూడెం, నవంబర్ 15 : మరోసారి తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గాక కార్యకర్తలా సేవలందిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి ఆయన మండల కేంద్రంలో పాల్గొని మాట్లాడారు. నడిగూడెం మండలాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసింది బీఆర్ఎస్‌నేనని పేర్కొన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లెక్కిన ప్రజలు ప్రస్తుతం 24గంటల కరెంట్‌తో సంతోషంగా ఉన్నారన్నారు. నడిగూడెం గ్రామానికి గొప్ప చరిత్ర ఉందని, ఇక్కడే దేశం మొత్తం సెల్యూట్ చేసే జాతీయ జెండా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. కోదాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. ఎలాంటి గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎల్లప్పుడూ మీ వెంట ఉండే నాయకుడిని గుర్తించి ఓటేయాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మహిళలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, పాలడుగు ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్లు పుట్టా రమేశ్, గోసుల రాజేశ్, బడేటి చంద్రయ్య, అనంతుల ఆంజనేయులు, అనంతుల మహేశ్, ఖలీల్ అహ్మద్, బోనగిరి ఉపేందర్, రఫీ, కాసాని ఉపేందర్, దున్నా సుధాకర్, మేకల గంగరాజు, నూనె నాగన్న, నక్కా సతీశ్, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, జలీల్, ధనయ్య, ప్రవీణ్, వీరబాబు, మురళి, శివకృష్ణ పాల్గొన్నారు.

నడిగూడెం : ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

మోతె మండలంలో విస్తృత ప్రచారం

మోతె : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గోపతండా, నేరెడవాయి, తుమ్మగూడెం, నర్సింహాపురం, రావికుంట తండా, కూడలి, సర్వారం, గోల్‌తండా, బుర్కచర్ల, రాంపురం తండా గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కోదాడలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ వల్లే జరిగిందన్నారు. ఎప్పుడు మీవెంటే ఉండే నాయకుడిని గుర్తించి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, మిక్కిలినేని సతీశ్, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు నర్సిరెడ్డి, యుగంధర్‌రెడ్డి, నర్సింహారావు, మిక్కిలినేని పురుషోత్తంరావు, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, దేవలనాయక్, సోమేశ్ గౌడ్, సురేందర్‌రెడ్డి, ఆర్కే నాయక్, ఉపేందర్, మహేశ్, మంజుల, జాన్‌పాషా పాల్గొన్నారు.

మోతె : తుమ్మగూడెం ప్రచారంలో ఆనందం వ్యక్తంచేస్తున్న కార్యకర్తలు

మోతె : నేరెడవాయి గ్రామంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి : డీఎస్పీ

చింతలపాలెం, నవంబర్ 15 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌జాదవ్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని తమ్మవరం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికలు నిబంధనలను పాటించాలన్నారు. ఎలాంటి గొడవలు సృష్టించినా నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

CHANGE OF NAME

★I, MUHAMMED ZIAUDDIN OWAIS, R/o. H.No. 6-2-905/4/2, Meer Bagh Cly., Nr. Nalgonda Public School, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED ZIAUDDIN OWAIS (New), S/o. Mohammed Kaleemuddin.
NT-320800

కావలెను

నల్లగొండ పట్టణంలోని DVKరోడ్డు, HP పెట్రోల్ బంక్ వెనుక గల మా ఇంట్లో 3rd క్లాస్ ఇంగ్లీష్ మీడియం హోమ్ ట్యూషన్ చెప్పడానికి టీచర్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్:7995402903, 9640756381.
NLG-15097

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777106	తొలుపునూరి : 9182777638

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి

- నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడటౌన్, నవంబర్ 15 : ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని బీఆర్ఎస్ పట్టణ నాయకులు కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కోరుతూ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా నాయకులు నయూమ్, అభిదర్‌నాయుడు, గంధం రాము, ఖదీర్‌పాష, ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు.

మునగాల : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంపల్లి వీరబాబు, గన్నా నర్సింహారావు, మునగలేటి వీరబాబు, తొండల లింగయ్య, పనస వీరయ్య, అమరగాని వీరభద్రం, ముదిగండ సైదులు, పనస శ్రీను, మామిడి మైసయ్య, తొండల ఉపేందర్, అనంతు శ్రీనివాస్, మునగలేటి నాగయ్య, మునగలేటి శేఖర్, కుక్కడం సైదులు పాల్గొన్నారు.

నడిగూడెం, నవంబర్ 15 : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూకపంగు ఈదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి, నవంబర్ 15 : నూతన మండలంగా ఏర్పడిన అనంతగిరిని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గింజుపల్లి రమేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం వారు మండలంలోని అనంతగిరి, ఖానాపురం, వెంకట్రామపురం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. స్వరాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టికి అండగా ఉండాలని ఓటర్లను కోరారు.

మునగాల : కలకోవలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం : వల్లాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ టౌన్ : 28వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు